**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ
**తేదీ : సెప్టెంబర్ 15, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: బహుళజాతి సంస్థకు చక్కెర శుద్ధి కర్మాగార అనుమతితో మన చక్కెర పరిశ్రమలు మూతపడతాయి – పున: పరిశీలన కోరుతూ ...**

లండన్ కేంద్రంగా పనిచేసే బహుళజాతి కంపెనీ "టయోటో సుషో షుగర్ ట్రేడింగ్ లిమిటెడ్" (టిటిఎస్‌టి) కంపెనీ 450 కోట్లతో నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో చక్కెర శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. రాష్ట్ర చక్కెర పరిశ్రమ, చెరకు పండించే రైతుల ప్రయోజనాల రీత్యా ఈ బహుళ జాతి సంస్థను అనుమతించవద్దని కోరుతున్నాను. మన సంపదను కొల్లగొట్టడానికి అనుమతించినట్లవుతుంది.

మన రాష్ట్రంలో 29 పంచదార పరిశ్రమలు ఉన్నాయి. అవి 1.20 కోట్ల క్వింటాళ్ళు పంచదారను ఉత్పత్తి చేస్తాయి. ఇతరచోట్ల పన్నులు తక్కువగా ఉండటంతో రాష్ట్రంలోకి పంచదార దిగుమతి అయ్యి ధర పడిపోతున్నది. టిటిడి సైతం కర్నాటక నుండి పంచదారను కొనుగోలు చేస్తున్నది. ఫలితంగా పరిశ్రమలు నష్టాలలోకి వెళ్లి కొన్ని పరిశ్రమలు మూతబడ్డాయి. ప్రైవేటు మిల్లులు రైతులకు వందల కోట్ల రూపాయిలు బకాయిలు పెట్టారు. రాష్ట్రంలో ఉన్న చక్కెర పరిశ్రమలే నిలదొక్కుకోవడం కష్టంగా ఉంటే మరో భారీ పరిశ్రమకు అవకాశం ఇస్తే మిల్లులు, రైతులు సంక్షోభంలోకి కూరుకుపోతారు.

మన రాష్ట్రంలోని 29 పరిశ్రమలు మొత్తం 1.20 కోట్ల క్వింటాళ్లు ఉత్పత్తి చేస్తుండగా టయోటో కంపెనీ ఒక్కటే 1.20 కోట్ల క్వింటాళ్లు పంచదార ఉత్పత్తి చేస్తుంది. రాష్ట్రంలో పండే చెరకు ఇప్పుడు ఉన్న పరిశ్రమలకు సరిపోతుంది. టయోటో కంపెనీ విదేశాలనుండి రాషుగర్ దిగుమతి చేసుకుని రిఫైనరీ చేసి రాష్ట్ర మార్కెట్‌లో విక్రయిస్తుంది. కోకాకోలా, పెప్సీ, నెస్లే, కాడ్‌బరీ లాంటి కంపెనీలు నేరుగా అక్కడినుండి కొనుగోలు చేస్తాయి. వాల్‌మార్ట్, స్పెన్సర్, రిలయన్స్ లాంటి పెద్ద షాపింగ్ సెంటర్స్‌తో నేరుగా ఒప్పందాలకు వస్తారు. దీనివల్ల రాష్ట్రంలోని షుగర్ పరిశ్రమలు దివాళా తీయడమే కాక రెండున్నర లక్షల ఎకరాల్లో చెరుకు పండించే సుమారు 2 లక్షల మంది చెరుకు రైతులు, పరోక్షంగా ఆధారపడిన లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు నష్టపోతారు.

ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా 600 మందికి, పరోక్షంగా వెయ్యి మందికి ఉపాధి వస్తుందని చెబుతున్నారు. కాని ప్రస్తుతం ఉన్న పరిశ్రమలు మూతపడితే 20 వేలమందికి పైగా ఉపాధి కోల్పోతారు.

అందువలన రాష్ట్రంలో ఉన్న చక్కెర పరిశ్రమల మనుగడ రీత్యా, కార్మికుల, రైతుల ప్రయోజనాల రీత్యా ఈ చక్కెర పరిశ్రమను అనుమతించరాదని కోరుతున్నాను.

మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 2014 చక్కెర పరిశ్రమ అభివృద్ధిపై సుధాకర్ చౌదరి కమిటీని నియమించారు. ఆ కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందజేసింది. దానిని బహిర్గత పరిచి రైతు సంఘాలు, చక్కెర పరిశ్రమలతో జాయింట్ సమావేశం జరిపి చర్చించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి